# తొలి వెలుగు

బుధవారం, 22 సెప్టెంబర్ 2021

www.tolivelugu.com

హైదరాబాద్

తెలుగు డిజిటల్ న్యూస్‌పేపర్ (కాంప్లిమెంటరీ కాపీ)


## అందాల బామ్మలు..108 ఏళ్లు



టోక్యో, తొలివెలుగు: తల్లి గర్భం నుంచి ఒకేసారి భూమ్మీద పడ్డారు..కలిసే పెరిగారు..అలా 107 సంవత్సరాల 330 రోజులు.జపాన్ కవలలు,ఉమెనో సుమియమా, కౌమేకొడమా. 1913 నవంబర్ 5న షోడోషిమా ద్వీపంలో పుట్టిన వీళ్లు..అత్యధిక కాలం జీవించిన కవలలుగా గిన్నీస్ రికార్డ్ సాధించారు.

పూర్తి కథనం

## పొడుపు కథ

మూతి ముంగిట సీసా పెడతా..
తెలంగాణ ప్రజలను గోస
పెడతా.. అడ్డగోలు మాటలతో
ఆశ పెడతా... అడ్డుకుంటే కేస్
పెడతా...
ఎవరిని..?.. నేనెవరినీ ??

# నో కామెంట్స్..!






- ఈడీ,డ్రగ్స్ కేసుతో ముడిపెట్టొద్దు
- కేటీఆర్ పరువునష్టం కేసులో
- సిటీ సివిల్ కోర్టు మధ్యంతర ఉత్తర్వులు
- పీసీసీ చీఫ్‌కు కీలక ఆదేశాలు

**హైదరాబాద్, తొలివెలుగు:** పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిపై మంత్రి కేటీఆర్ వేసిన పరువునష్టం కేసులో సిటీ సివిల్ కోర్ట్ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.పరువునష్టం కేసులో మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తూ.. ఈడీ,డ్రగ్స్ కేసుతో ముడిపెట్టి కేటీఆర్ పై వ్యాఖ్యలు చేయవద్దని న్యాయస్థానం రేవంత్‌రెడ్డిని ఆదేశించింది. తనకు నష్టపరిహారం చెల్లించాలని, రేవంత్‌రెడ్డిపై క్రిమినల్ చర్యలు చేపట్టాలని కేటీఆర్ కోర్ట్‌ను కోరగా..వాటిపై ఇంకా వాదనలు వినాల్సి ఉందని కోర్టు తెలియచేసింది.ఈ కేసులో రేవంత్‌రెడ్డికి నోటీసులు ఇచ్చిన కోర్ట్, తదుపరి విచారణను అక్టోబర్20కి వాయిదా వేసింది.

# గులాబీ గిరీ

## పీసీసీ చీఫ్ ఇంటిపై దాడి

- రేవంత్ ఇంటిపై గులాబీ గూండాల దాడి
- తమ నేతనే ప్రశ్నిస్తారా..అంటూ హల్ చల్
- గుంపుగా వచ్చి.. ఇంటిమీదకు రాళ్లు విసిరి
- రేవంత్ ఇంటికి రక్షణగా నిల్చిన..హస్తం శ్రేణులు
- పోలీసుల ముందే రెచ్చిపోయిన గులాబీ బాబులు
- దాడికి నిరసనగా.. ఆందోళనకు కాంగ్రెస్ పిలుపు



**హైదరాబాద్, తొలివెలుగు:**

తెలంగాణలో సంచలనం రేకెత్తిస్తున్న వైట్ ఛాలెంజ్ కొత్త మలుపు తిరిగింది.మాటలతో రేగిన మంటలు కాస్తా దాడుల దాకా వెళ్లాయి. తమ నాయకుడినే ప్రశ్నిస్తారా..! అంటూ టీఆర్ఎస్ కార్యకర్తలు రాళ్లతో పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఇంటిపై దాడికి దిగారు. మరో వైపు..పోలీసులముందే రెచ్చిపోయి బూతులు తిడుతూ..రాళ్లు విసురుతూ నానా హంగామా చేశారు. డ్రగ్స్ కేసులో రేవంత్ రెడ్డి కేటీఆర్‌ను టార్గెట్ చేశారని,పరుష పదజాలంతో కేసీఆర్-కేటీఆర్ లను నిందిస్తున్నారని ఆరోపిస్తూ టీఆర్ఎస్ కార్యకర్తలు దౌర్జన్యం చేశారు.సమయానికి అక్కడే ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలు


- కొనసాగింపు 2లో..












# ఆ వార్తలు.. నమ్మొచ్చు!

DD News

THE TIMES OF INDIA

**ఢిల్లీ, తొలివెలుగు:** దేశంలో పూటకో ఛానల్,రోజుకో పెపర పుట్టుకొస్తుంది.ఇక యూట్యూబ్, వెబ్‌సైట్స్ గురించి లెక్కే లేదు. ఇలాంటి తరుణంలో ఇండియాలో అత్యంత నమ్మకమైన వార్తా సంస్థలుగా ఎవరికి పేరుంది అని ప్రముఖ అంతర్జాతీయ న్యూస్ ఎజెన్సీ రాయిటర్స్, ఆక్స్ ఫర్డ్ నిపుణుల బృందం సంయుక్తంగా పరిశీలన చేశాయి.ఈ సర్వే ప్రకారం డీడీ న్యూస్, టైమ్స్ ఆఫ్ ఇండియా సంస్థలకు అత్యంత ప్రజాదరణతో పాటు నమ్మకమైన సంస్థలుగా గుర్తింపు దక్కినట్లు తేల్చింది. డీడీ న్యూస్ ను 46శాతం, టైమ్స్ ఆఫ్ ఇండియా గ్రూప్‌ను 42శాతం ప్రజలు మెచ్చుకున్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# సీన్ రివర్స్..




హైదరాబాద్, తొలివెలుగు: జూబ్లిహిల్స్ హౌజింగ్ సోసైటీ పాలక మండలికి షాక్ తగిలింది.సెక్రెటరీ మురళీ ముకుంద్ తొలగింపు అక్రమమని తీర్పునిచ్చిన కో-ఆపరేటివ్ ట్రిబ్యునల్ చివాట్లు పెట్టింది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# సారూ..

## ఇప్పుడేం చేస్తారు?

**హైదరాబాద్, తొలివెలుగు:** సీఎం కేసీఆర్‌కు ఇప్పుడు కొత్త తలనొప్పి మొదలయ్యేలా ఉంది.రెండుసార్లు ప్రభుత్వం.. దాంతో కిందిస్థాయిలో లీడర్లంతా పార్టీలో చేరిపోయారు. కాస్త ప్రభావం చూపే స్థాయి నేతలను పార్టీలో

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# 24న భేటీ.. ఎజెండా ఏంటి?



ఢిల్లీ, తొలివెలుగు:అమెరికా అధ్యక్షుడు బైడెన్‌తో భారత ప్రధాని నరేంద్ర మోడీ భేటీ ఫిక్స్ అయింది. బుధవారం వాషింగ్టన్ డీసీ బయలుదేరనున్నారు మోడీ.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# తెలంగాణా నువ్వేటు..?



**హైదరాబాద్, తొలివెలుగు:** రెండు రోజులుగాతెలంగాణ రాజకీయాల్లో రెండే హాట్ టాపిక్.ఒకటి వైట్ ఛాలెంజ్.. రెండోది పరువు నష్టం దావా.రేవంత్ విసి రిన సవాల్‌ను స్వీకరించిన మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి..మరో ఇద్దరికి ఛాలెంజ్ చేశారు. వారిలో బీఎస్పీ నేత ఆర్ ప్రవీణ్ కుమార్ ఒకరు. తాజాగా ఆయన ఈ ఇష్యూపై ట్విట్టర్ వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు. చివరికి మన బ్లాక్ అండ్ వైట్ ఛాలెంజ్‌లు,తన్నులాటల,పరువు నష్టాల క్లైమాక్సు కొచ్చేశాయన్న మాట. రైతుల కష్టాలు,పోడు/అసైన్డ్ భూములు,కుంభకోణాలు,నిరుద్యోగ సమస్యల నుండి మన దృష్టి మళ్లించడం కోసమే ఈ హైడ్రామా!

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# కొంపముంచిన జీవో

**హైదరాబాద్, తొలివెలుగు:** హైదరాబాద్ మహా నగరానికి కూత వేటు దూరంలో ఉన్న భూ పట్టాదారులు ఇప్పుడు లబోదిబో మంటున్నారు.భూములు అమ్ముకోలేక..తమ పిల్లల పెళ్లిళ్లు చేయలేక నానా అవస్థలు పడుతున్నారు.1996లోఆనాటి ప్రభుత్వం తెచ్చిన 111జీవో కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.చదువులకు, పెళ్లిళ్లకు అవసరానికి భూమి పనిచేయటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్కడున్న వారంతా రైతులే.వారికున్న ఆస్తి అంతా భూములే. కానీ ఇప్పుడు తమ పిల్లల అవసరాల కోసం వాడు కునేందుకు అవేవీ పనిచేయటం లేదు. కారణం 111జీవో.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

"మహా" కథ

# కంచికేనా!



**ముంబై, తొలివెలుగు:** మహారాష్ట్రలో మూడు పార్టీల పొత్తు ముగియబోతోందా? మహా వికాస్‌అగాడీ కూలబోతుందా?శివసేన పవార్ పై చేస్తున్న తీవ్ర వ్యాఖ్యలు కొత్త కూటములకు సంకేతమా? ముంబైలో శివసేన కీలక నేత అనంత్ గీతే పవార్‌ను వెన్నుపోటు దారుడు అంటూ చేసిన వ్యాఖ్యలతోపై

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# ఫాంహౌజ్‌ను నాగళ్లతో దున్నుతాం





**కామారెడ్డి, తొలివెలుగు:**

డ్రగ్స్ ఛాలెంజ్ పేరుతో టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు నాటకాలు ఆడుతున్నాయని మండిపడ్డారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్.ప్రజా సంగ్రామ యాత్రను పక్కదోవ పట్టించాలనే కుట్రలో ఇదంతా భాగమని ఆరోపించారు.పాదయాత్రలో భాగంగా కామారెడ్డి నిజాంసాగర్ చౌరస్తాలో ఆయన మాట్లాడారు. యాత్రలో కేంద్ర మాజీ మంత్రి ప్రకాశ్ జవదేవకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా, తెలంగాణ గడ్డ హిందువుల అడ్డా..ఇక్కడ పచ్చ జెండాకు,కుహానా సెక్యులర్ వాదుల రంగు రంగుల జెండాలకు

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

- మక్కలు కొనకున్నా..రైతన్నను కష్టపెట్టినా..!
- కేసీఆర్ సర్కార్ కు బండి వార్నింగ్
- డ్రగ్స్ ఛాలెంజ్ డ్రామాలాపండి
- పాదయాత్ర పక్కదోవ పట్టించడానికే కదా..!
- ఎంఐఎం అడ్రస్ లేకుండా చేస్తాం: బండి
- కేసీఆర్ కుటుంబపాలన నడుస్తోంది: జవదేకర్

